# పత్ర-పుష్పము

# "సదా సఫలతామూర్తులుగా అయ్యేందుకు కంబైండ్ స్వరూపము యొక్క స్మృతిలో ఉండండి"

## (దాదీజీ - 20-03-25)

ప్రాణప్రియులైన అవ్యక్తమూర్త మాత-పిత బాప్‌దాదాల అతి ప్రియమైన, సదా తండ్రి మరియు మీరు, ఈ కంబైండ్ స్వరూపంలోనే ఉండే కర్మయోగీ ఆత్మలు, నిమిత్త టీచర్ అక్కయ్యలు మరియు దేశ-విదేశాలలోని సర్వ బ్రాహ్మణ కుల భూషణ బాబా యొక్క విజయీ పిల్లలు,

ఈశ్వరీయ స్నేహ సంపన్న మధుర స్మృతులను స్వీకరించండి.

తర్వాత సమాచారమేమనగా - మీరందరూ మార్చ్ నెలలో హోలీ యొక్క పావన పండుగను ఎంతో వైభవంగా జరుపుకుని ఉంటారు. ఈ సారి 2-3 అవ్యక్త మురళీలు హోలీ నిమిత్తము మనమందరమూ విన్నాము, అందులో ప్రియమైన బాప్‌దాదా హోలీ యొక్క అనేకానేక ఆధ్యాత్మిక రహస్యాలను స్పష్టము చేసారు మరియు ఇదే శిక్షణను ఇస్తున్నారు - ఇప్పుడు గతం గతః చేసి, ఒక్క తండ్రికి చెందినవారిగా ఉండండి, హోలీగా అవ్వండి మరియు చేయండి. ఇప్పుడు కొత్త ప్రపంచము, కొత్త స్వర్ణిమ ప్రపంచము రానున్నది కావున పాత సంస్కారాల అంతిమ సంస్కారము చేయండి. మనసా ద్వారా ప్రకృతిని సతోగుణీగా తయారుచేసే సేవ చేయండి, సర్వుల పట్ల శుభ భావన, శుభ కామనను ఉంచి సంస్కార మిలనం యొక్క రాస్ చేయండి. సదా పరమాత్మ సాంగత్యపు రంగులో ఉంటూ అందరికీ అదే రంగును వేస్తూ సత్యమైన హోలీని జరుపుకోండి. కావున తప్పకుండా మీరందరూ ఇటువంటి సత్యమైన హోలీని జరుపుకుని ఉంటారు. దానితో పాటు మనందరి అతి స్నేహీ గుల్జార్ దాదీ మరియు జానకీ దాదీల స్మృతి దివసం కూడా మార్చ్ నెలలో జరుగుతుంది, అందరూ వారి దివ్యమైన పాలనను, వారి ద్వారా లభించిన మధురమైన శిక్షణలను గుర్తు తెచ్చుకుంటూ మన స్నేహ పుష్పాలను అర్పిద్దాము.

ఇప్పుడు ఏప్రిల్ మాసం కోసము బాప్‌దాదా యొక్క విశేషమైన సూచన ఏమిటంటే - పిల్లలూ, సేవలలో సదా సఫలతా మూర్తులుగా అయ్యేందుకు మరియు మాయపై విజయాన్ని పొందేందుకు తమ కంబైండ్ స్వరూపాన్ని స్మృతిలో ఉంచుకోండి. ఏ విధంగా శరీరము మరియు ఆత్మ కంబైండ్‌గా ఉన్నాయో, అలా మీరు, తండ్రితో పాటు సదా కంబైండ్‌గా ఉండండి. ప్రతి కర్మ చేస్తూ యోగాన్ని కంబైండ్‌గా ఉంచండి, జ్ఞాన స్వరూపముతో పాటు స్నేహాన్ని కూడా కంబైండ్‌గా ఉంచండి. తండ్రిని సహచరునిగా అయితే చేసుకున్నారు, ఇప్పుడు వారిని కంబైండ్ స్వరూపములో అనుభవం చేయండి. ఎంతగా కంబైండ్ స్వరూపము యొక్క అనుభవాన్ని పెంచుతూ ఉంటారో, అంతగా బ్రాహ్మణ జీవితం చాలా ప్రియంగా, మనోరంజకముగా అనుభవమవుతుంది. ఎక్కడ చూసినా నీవే నీవు... అని మనుష్యులు అంటారు మరియు మనము - మేము ఏది చేసినా, ఎక్కడికి వెళ్ళినా, తండ్రి తోడుగానే ఉంటారు అనగా నీవే నీవు. ఏ విధంగా కర్తవ్యము సదా మనతో పాటు ఉంటుందో, అదే విధంగా ప్రతి కర్తవ్యము చేయించేవారు కూడా సదా తోడుగా ఉన్నారు. చేసేవారు మరియు చేయించేవారు ఇరువురూ కంబైండ్‌గా ఉన్నారు. సర్వశక్తివంతుడైన తండ్రి కంబైండ్‌గా ఉన్నప్పుడు , సర్వ శక్తులు స్వతహాగా వచ్చేస్తాయి, ఎక్కడైతే సర్వ శక్తులు ఉంటాయో అక్కడ సఫలత ఉండకపోవడము అనేది అసంభవము. ఒకవేళ నడుస్తూ-నడుస్తూ ఎప్పుడైనా అసఫలత లేక కష్టము అనుభవమైతే దానికి కారణము ఖుదాను ఖిద్మత్ నుండి (భగవంతుడిని సేవ నుండి) వేరు చేస్తున్నారు. ఈశ్వరీయ సేవాధారి, ఈ కంబైండ్ స్వరూపము యొక్క స్మృతి అసంభవాన్ని కూడా సంభవం చేస్తుంది. ఇంత సహజమైన విధులను మధురమైన బాప్‌దాదా పిల్లలైన మనకు వినిపించారు, వాటిని కేవలం స్మృతిలో ఉంచుకుంటూ ఆ స్వరూపముగా అవ్వాలి. సహజమైన మార్గాన్ని ఎప్పుడూ సహనం చేసే మార్గంలా చేసుకోకూడదు.

ప్రియమైన బాప్‌దాదా ఈ అవ్యక్త మిలనం యొక్క సీజన్‌లోని 10 టర్నులలో అవ్యక్త వతనవాసి అయినప్పటికీ పిల్లలందరికీ తమ అలౌకిక దృష్టితో, దివ్యమైన శిక్షణలతో మరియు వరదానాలతో బాగా అలంకరించారు. దేశ-విదేశాలలోని వేలాది మంది బాబా పిల్లలు మధుబన్ ఇంటికి వచ్చారు, జ్ఞానయోగాల క్లాసులతో పాటు పరస్పరం ఆత్మిక మిలనాన్ని జరుపుకున్నారు, ఒకరికొకరు అనుభవాలతో నిండుగా చేసుకున్నారు. ఇప్పుడు పూర్తి సంవత్సరం కోసం సేవ మరియు స్వ-ఉన్నతి కొరకు మీటింగ్ ఉంది, దానికి సంబంధించిన సమాచారము మీకు లభిస్తుంది.

అచ్ఛా - అందరికీ చాలా-చాలా స్మృతులు...

ఈశ్వరీయ సేవలో,

బి.కె. రతన్‌మోహినీ దాదీజీ

## అవ్యక్త సూచనలు

## కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా కండి

1. శివశక్తి అంటే అర్థమే కంబైండ్. తండ్రి మరియు మీరు - ఇరువురినీ కలిపి శివశక్తి అని అంటారు. కావున ఎవరైతే కంబైండ్‌గా ఉన్నారో, వారిని ఎవరూ వేరు చెయ్యలేరు. మేము కంబైండ్‌గా ఉండేందుకు అధికారులుగా అయ్యాము అన్నదానినే గుర్తుంచుకోండి. ముందు వెతికేవారిగా ఉండేవారము, ఇప్పుడు తోడుగా ఉన్నాము - ఈ నషా సదా ఉండాలి.

2. ఎలాగైతే మీరు జ్ఞాన స్వరూపులుగా ఉన్నారో, అలా స్నేహ స్వరూపులుగా అవ్వండి, జ్ఞానము మరియు స్నేహము రెండూ కంబైండ్‌గా ఉండాలి ఎందుకంటే జ్ఞానము బీజము వంటిది, స్నేహము నీరు వంటిది. ఒకవేళ బీజానికి నీరు లభించకపోతే ఫలాలను ఇవ్వదు. జ్ఞానముతోపాటు హృదయపూర్వకమైన స్నేహము ఉంటే ప్రాప్తి అనే ఫలము లభిస్తుంది.

3. సదా ప్రతి కర్మ చేస్తూ స్వయాన్ని కర్మయోగీ ఆత్మగా అనుభవము చెయ్యండి. ఏ కర్మను చేస్తున్నా కానీ స్మృతిని మర్చిపోకూడదు. కర్మ మరియు యోగము - రెండూ కంబైండ్ అయిపోవాలి. ఏ విధంగానైతే కలిసి ఉన్నవాటిని వేరు చెయ్యలేరో, అలా కర్మయోగులుగా అవ్వండి.

4. శరీరము మరియు ఆత్మ కంబైండ్‌గా ఉంటేనే జీవితము ఉంటుంది. ఒకవేళ ఆత్మ శరీరము నుండి వేరైపోతే జీవితము సమాప్తమైపోతుంది. అలాగే కర్మయోగీ జీవితము అనగా కర్మ యోగము లేకుండా ఉండకూడదు, యోగము కర్మ లేకుండా ఉండకూడదు. సదా కంబైండ్‌గా ఉన్నట్లయితే సఫలత లభిస్తూ ఉంటుంది.

5. "బాబా మరియు మేము" కంబైండ్, చేయించేవారు బాబా మరియు చేసేందుకు నిమిత్తము ఆత్మనైన నేను - దీనిని ఆలోచనా రహితము అనగా ఒక్కరి స్మృతి అని అంటారు. శుభచింతనలో ఉండేవారికి ఎప్పుడూ చింత ఉండదు. ఎలాగైతే బాబా మరియు మీరు కంబైండ్‌గా ఉన్నారో, శరీరము మరియు ఆత్మ కంబైండ్‌గా ఉంటాయో, మీ భవిష్య విష్ణు స్వరూపము కంబైండ్‌గా ఉంటుందో, అలా స్వ-సేవ మరియు సర్వుల సేవ కంబైండ్‌గా ఉండాలి, అప్పుడు శ్రమ తక్కువ ఉంటుంది సఫలత ఎక్కువ లభిస్తుంది.

6. కంబైండ్ సేవ లేకపోతే సఫలత అనేది అసంభవము. అంతేకానీ వెళ్ళేదేమో సేవ చెయ్యటానికి, కానీ తిరిగి వచ్చాక - మాయ వచ్చేసింది, మూడ్ ఆఫ్ అయ్యింది, డిస్టర్బ్ అయ్యాము అని అనటము కాదు. కనుక అండర్‌లైన్ చేసుకోండి - సేవలో సఫలతకు మరియు సేవలో వృద్ధికి సాధనము స్వ సేవ మరియు సర్వుల కంబైండ్ సేవ.

7. సేవ మరియు స్థితి, బాబా మరియు మీరు, ఇది కంబైండ్ స్థితి, ఇలా కంబైండ్ సేవ చేసినట్లయితే సదా ఫరిశ్తా స్వరూపాన్ని అనుభవము చేస్తారు. సదా తండ్రితో పాటు ఉన్నాము మరియు సహచరులుగా కూడా ఉన్నాము - ఈ డబల్ అనుభవము ఉండాలి. స్వయం యొక్క ప్రేమతో కూడిన తపనతో సదా తోడును అనుభవము చేయండి మరియు సేవలో సదా సహచరుడిని అనుభవము చేయండి.

8. బ్రహ్మాబాబాను చూసారు - వారు తండ్రితోపాటు స్వయాన్ని సదా కంబైండ్ రూపములో అనుభవము చేసారు మరియు చేయించారు. ఈ కంబైండ్ స్వరూపాన్ని ఎవ్వరూ వేరు చెయ్యలేరు. ఇటువంటి సుపుత్రులైన పిల్లలు సదా స్వయమును బాబాతో కంబైండ్‌గా అనుభవము చేస్తారు. వారిని వేరు చేసే శక్తి అంటూ ఏదీ లేదు.

9. బాబాను సహచరునిగా అయితే చేసుకున్నారు, ఇప్పుడు వారిని కంబైండ్ రూపములో అనుభవము చెయ్యండి మరియు ఈ అనుభవమును పదే-పదే స్మృతిలోకి తీసుకువస్తూ-తీసుకువస్తూ స్మృతి స్వరూపులుగా అవ్వండి. పదే-పదే చెక్ చేసుకోండి - నేను కంబైండ్‌గా ఉన్నానా, వారిని వదిలి పక్కకు వచ్చేయలేదు కదా? ఎంతగా కంబైండ్ రూపపు అనుభవాన్ని పెంచుతూ వెళ్తారో అంతగా బ్రాహ్మణ జీవితము చాలా ప్రియమైనదిగా, మనోరంజకమైనదిగా అనుభవమవుతుంది.

10. తండ్రి కంబైండ్‌గా ఉన్నారు కనుక ఉల్లాస-ఉత్సాహాలతో ముందు వెళ్ళండి. బలహీనతలను, నిరాశను తండ్రికి అర్పించండి, మీ వద్ద పెట్టుకోకండి. మీ వద్ద కేవలము ఉల్లాస-ఉత్సాహాలను మాత్రమే పెట్టుకోండి. సదా ఉల్లాస-ఉత్సాహాలతో నాట్యము చేస్తూ ఉండండి, పాడుతూ ఉండండి మరియు బ్రహ్మాభోజనాన్ని స్వీకరిస్తూ ఉండండి.

11. కంబైండ్‌గా ఉండేవారము, కంబైండ్‌గా ఉన్నాము మరియు కంబైండ్‌గా ఉంటాము అన్నదానిని సదా స్మృతిలో పెట్టుకోండి. అనేక సార్లుగా ఉన్న కంబైండ్ స్వరూపాన్ని వేరు చేసేంతటి శక్తి ఎవ్వరికీ లేదు. ప్రేమకు గుర్తు కంబైండ్‌గా ఉండటము. ఇది ఆత్మ మరియు పరమాత్మ కలిసి ఉండడము. పరమాత్మ అయితే ఎక్కడున్నా తోడును నిర్వర్తిస్తారు మరియు ప్రతి ఒక్కరితో కంబైండ్ రూపము ద్వారా ప్రీతి యొక్క రీతిని నిర్వర్తిస్తారు.

12. శక్తులకు ఎంతైతే శక్తి ఉందో అంతగానే పాండవులకు కూడా గొప్ప శక్తి ఉంది, అందుకే చతుర్భుజుని రూపాన్ని చూపించారు. శక్తులు మరియు పాండవులు, ఈ ఇరువురి యొక్క కంబైండ్ రూపము ద్వారానే విశ్వ సేవ యొక్క కార్యములో సఫలత ప్రాప్తిస్తుంది, అందుకే సదా ఒకరికొకరు సహయోగులుగా అయ్యి ఉండండి. బాధ్యతా కిరీటము ఎల్లప్పుడూ ధరించి ఉండాలి.

13. ఎలాగైతే ఈ సమయములో ఆత్మ మరియు శరీరము కంబైండ్‌గా ఉన్నాయో, అలా తండ్రి మరియు మీరు కంబైండ్‌గా ఉండండి. కేవలము 'నా బాబా' అన్నదానిని గుర్తుంచుకోండి. మీ మస్తకముపై సదా వారి తోడును సూచించే తిలకము పెట్టుకోండి. సౌభాగ్యవంతులు ఎవరైతే ఉంటారో, తోడుగా ఉంటారో వారు ఎప్పుడూ తిలకాన్ని మర్చిపోరు. కనుక సహచరుడిని సదా తోడుగా పెట్టుకోండి. ఒకవేళ కలిసి ఉంటే కలిసి వెళ్తారు. కలిసి ఉండాలి, కలిసి వెళ్ళాలి, ప్రతి క్షణము, ప్రతి సంకల్పములో తోడుగా ఉండనే ఉండాలి.

14. ఎక్కడ చూసినా నీవే నీవు అని లోకులు అంటారు, మేము ఏది చేసినా, ఎక్కడికి వెళ్ళినా బాబా తోడుగానే ఉన్నారు అని మనము అంటాము, అనగా నీవే నీవు. ఎలాగైతే కర్తవ్యము మనతో పాటు ఉంటుందో అలా ప్రతి కర్తవ్యమును చేయించేవారు కూడా సదా మనతో పాటు ఉండాలి. చేసేవారు మరియు చేయించేవారు ఇరువురూ కంబైండ్‌గా ఉండాలి.

15. ఎవరితోనైతే స్వయం సర్వశక్తివంతుడైన బాబా కంబైండ్‌గా ఉంటారో, వారితో సర్వ శక్తులు స్వతహాగానే ఉంటాయి. ఎక్కడైతే సర్వ శక్తులు ఉంటాయో అక్కడ సఫలత ఉండకపోవడమన్నది అసంభవము. లౌకికములో కూడా ఎవరైనా మంచి సహచరుడు లభిస్తే వారిని వదలలేరు. వీరైతే అవినాశీ సహచరుడు. మోసం చేసే సహచరుడు కాదు. ఎల్లప్పుడు తోడును నిర్వర్తించే సహచరుడు, కనుక సదా కలిసి-కలిసి ఉండండి.

16. ఎప్పుడైనా ఏదైనా కార్యము చేసేటప్పుడు లేక సేవలో ఒంటరిగా అనుభవము చేసినప్పుడు అలసిపోతారు. అప్పుడు రెండు భుజాలు కలవారిని సహచరునిగా చేసుకుంటారు, వేయి భుజాలవారిని మర్చిపోతారు. వేయి భుజాలు కలవారు తమ ఇల్లు అయిన పరంధామాన్ని వదిలి మీకు తోడుగా ఉండేందుకు వచ్చినప్పుడు వారిని మీతో కంబైండ్‌గా ఎందుకు ఉంచుకోరు! సదా బుద్ధి ద్వారా కంబైండ్‌గా ఉన్నట్లయితే సహయోగము లభిస్తూ ఉంటుంది.

17. సంగమయుగములో బ్రహ్మాకుమారీ-బ్రహ్మాకుమారులు ఒంటరిగా అవ్వలేరు. కేవలము తండ్రి తోడు యొక్క అనుభవాన్ని, కంబైండ్‌తనము యొక్క అనుభవాన్ని ఇమర్జ్ చేసుకోండి. తండ్రి అయితే ఎలాగూ నా వారే, తోడుగా ఉండనే ఉన్నారు అని కాదు. అలా కాదు, తోడు యొక్క ప్రాక్టికల్ అనుభవము ఇమర్జ్ అవ్వాలి. అప్పుడు ఈ మాయ యొక్క దాడి, దాడి చేయదు, మాయ ఓడిపోతుంది. ఏమైపోయింది... అని భయపడకండి, ధైర్యాన్ని ఉంచండి, తండ్రి తోడును స్మృతిలో పెట్టుకున్నట్లయితే విజయము మీ జన్మసిద్ధ అధికారము అవుతుంది.

18. సదా ఇదే స్మృతి ఉండాలి - ఆత్మనైన నేను ఆ సుప్రీం ఆత్మతో కంబైండ్‌గా ఉన్నాను. సుప్రీం ఆత్మ, ఆత్మనైన నేను లేకుండా ఉండలేరు మరియు నేను కూడా సుప్రీం ఆత్మ లేకుండా, వేరుగా ఉండలేను. ఇలా ప్రతి క్షణమూ హజూర్ హాజరైనట్లు అనుభవము చెయ్యటం ద్వారా ఆత్మిక సుగంధములో అవినాశీగా మరియు ఏకరసంగా ఉంటారు.

19. ఆత్మనైన నా ద్వారా చేయించేవారు ఆ సుప్రీం ఆత్మ. చేయించేవారి ఆధారంగా నేను నిమిత్తంగా చేసేవాడిని. నేను చేసేవాడిని, వారు చేయించేవారు. వారు నడిపిస్తున్నారు, నేను నడుస్తున్నాను. ఆత్మనైన నా కోసం ప్రతి డైరెక్షన్‌లో, సంకల్పము, మాట మరియు కర్మలలో సదా హజూర్ హాజరై ఉన్నారు అందుకే హజూర్ ముందు ఆత్మనైన నేను కూడా హాజరై ఉన్నాను. సదా ఈ కంబైండ్ రూపములోనే ఉండండి.

20. నేను మరియు నా బాబా – ఈ స్మృతిలో కంబైండ్‌గా ఉన్నట్లయితే మాయాజీతులుగా అయిపోతారు. చేసేవారు–చేయించేవారు – ఈ మాటలో బాబా మరియు పిల్లలు ఇరువురూ కంబైండ్‌గా ఉన్నారు. చేతులు పిల్లలవి మరియు పని బాబాది. సహాయాన్ని అందించే బంగారు అవకాశం పిల్లలకే లభిస్తుంది. కానీ చేయించేవారు చేయిస్తున్నారు అని అనుభవమవుతుంది. వారు నన్ను నిమిత్తము చేసి నడిపిస్తున్నారు అన్న ఈ శబ్దమే మనసు నుండి వెలువడుతుంది.

21. ఎంతెంతగా స్మృతిలో ఉంటారో అంతగా – నేను ఒంటరిగా లేను, బాప్‌దాదా సదా తోడుగా ఉన్నారు అని అనుభవము చేస్తారు. ఏ సమస్య ఎదురుగా వచ్చినా కానీ – నేను కంబైండ్‌గా ఉన్నాను అన్నది స్మృతిలో ఉండాలి, అప్పుడు భయపడరు. కంబైండ్ రూపపు స్మృతి ద్వారా ఏ కష్టమైన కార్యమైనా సహజమైపోతుంది. మీ భారాలన్నింటినీ తండ్రికి అర్పించి స్వయము తేలికైపోండి, అప్పుడు సదా స్వయాన్ని భాగ్యశాలిగా అనుభవము చేస్తారు మరియు ఫరిశ్తాల వలె నాట్యము చేస్తూ ఉంటారు.

22. సంగమయుగము ఉన్నదే కంబైండ్‌గా ఉండే యుగము. బాబా నుండి వేరు అవ్వలేరు. మీరు సదా తోడుగా ఉండేవారు. సదా బాబాతో ఉండటము అనగా సదా సంతుష్టంగా ఉండటము. బాబా మరియు మీరు సదా కంబైండ్‌గా ఉన్నారు, కంబైండ్ శక్తి చాలా గొప్పది, ఒక పనికి బదులు వెయ్యి పనులు చెయ్యగలరు ఎందుకంటే వేయి భుజాల తండ్రి మీతో పాటు ఉన్నారు.

23. ఎలాగైతే శరీరము మరియు ఆత్మ రెండూ కంబైండ్‌గా ఉంటూ కర్మలు చేస్తున్నాయి, అలాగే మీ టైటిల్ కర్మయోగి. కర్మలు చేస్తూ స్మృతిలో ఉండేవారు సదా అతీతముగా మరియు ప్రియముగా ఉంటారు, తేలికగా ఉంటారు. నాలెడ్జ్‌ఫుల్‌తో పాటు శక్తిశాలి స్థితిలో ఉండండి. నాలెడ్జ్‌ఫుల్ మరియు పవర్‌ఫుల్, ఈ రెండు స్థితులు కంబైండ్‌గా ఉండాలి, అప్పుడు స్థాపనా కార్యము తీవ్రగతితో జరుగుతుంది.

24. ఒకవేళ నడుస్తూ–నడుస్తూ ఎప్పుడైనా అసఫలత లేక కష్టము అనుభవమైతే, దానికి కారణము – కేవలము సేవాధారులుగా అవుతారు, ఈశ్వరీయ సేవాధారులుగా అవ్వరు. ఈశ్వరుడిని సేవ నుండి వేరు చెయ్యకండి. పేరే ఈశ్వరీయ సేవాధారి అన్నప్పుడు కంబైండ్‌గా ఉన్నవారిని ఎందుకు వేరు చేస్తారు. సదా మీ ఈ పేరును గుర్తుంచుకున్నట్లయితే స్వతహాగానే ఈశ్వరీయ గారడి నిండిపోతుంది.

25. సేవా క్షేత్రములో స్వయానికి సంబంధించి మరియు సేవకు సంబంధించి రకరకాల విఘ్నాలు ఏవైతే వస్తాయో, దానికి కూడా కారణము ఏమిటంటే – స్వయాన్ని కేవలము సేవాధారిగా భావిస్తారు, కానీ నేను ఈశ్వరీయ సేవాధారిని. నేను సేవలో కాదు ఈశ్వరీయ సేవలో ఉన్నాను అన్న ఈ స్మృతి ద్వారా స్మృతి మరియు సేవ స్వతహాగానే కంబైండ్ అయిపోతాయి.

26. ఎలాగైతే శివశక్తి అనేది కంబైండ్ రూపమూ, అలా పాండవపతి మరియు పాండవులు అన్నది సదా యొక్క కంబైండ్ రూపము. పాండవపతి పాండవులు లేకుండా ఏమీ చెయ్యలేరు. ఎవరైతే ఇలా కంబైండ్ రూపములో సదా ఉంటారో వారికి బాప్‌దాదా సాకారములో అన్ని సంబంధాలతో ఎదురుగా ఉంటారు. ఎక్కడ పిలిస్తే అక్కడికి క్షణములో హాజరైపోతారు అందుకే హాజిరా హజూర్ (ప్రభువు హాజరై ఉన్నారు) అని అంటారు.

27. వరదాత బాబా మరియు వరదానీ ఆత్మలైన మనము, ఇరువురూ కంబైండ్‌గా ఉన్నాము. ఈ స్మృతి సదా ఉన్నట్లయితే పవిత్రతా ఛత్రఛాయ స్వతహాగానే ఉంటుంది ఎందుకంటే ఎక్కడైతే సర్వశక్తివంతుడైన తండ్రి ఉంటారో అక్కడ అపవిత్రత స్వప్నములో కూడా రాలేదు. సదా బాబా మరియు మీరు యుగళ్ రూపములో ఉండండి, సింగిల్‌గా (ఒంటరిగా) కాదు. ఒంటరిగా అయితే పవిత్రత అనే సౌభాగ్యము దూరమవుతుంది.

28. మీ శివశక్తి కంబైండ్ రూపము యొక్క స్మృతిచిహ్నము సదా పూజింపబడుతుంది. శక్తి శివుడి నుండి వేరుగా లేదు, శివుడు శక్తి నుండి వేరుగా లేరు. ఇలా కంబైండ్ రూపములో ఉండండి, ఈ స్వరూపాన్నే సహజయోగీ అని అంటారు. యోగము జోడించేవారు అని కాదు కానీ సదా కంబైండ్‌గా అనగా తోడుగా ఉండేవారు. తోడుగా ఉంటాము, తోడుగా జీవిస్తాము, తోడుగా నడుస్తాము... అన్న ప్రతిజ్ఞ ఏదైతే ఉందో, ఈ ప్రతిజ్ఞను పక్కాగా గుర్తుంచుకోండి.

29. స్వయాన్ని బాబాతో కంబైండ్‌గా ఉన్నట్లుగా భావించినట్లయితే, వినాశీ సహచరుడు ఉండాలి అన్న సంకల్పము సమాప్తమైపోతుంది ఎందుకంటే సర్వశక్తివంతుడు సహచరునిగా ఉన్నారు. ఏ విధంగానైతే సూర్యుని ఎదురుగా చీకటి నిలవలేదో, అలా సర్వశక్తివంతుని ఎదురుగా మాయకు చెందిన ఎటువంటి వ్యర్థ సంకల్పము కూడా నిలవలేదు. ఏ శత్రువు అయినా దాడి చేసే కన్నా ముందు ఒంటరిగా చేస్తారు, అందుకే ఎప్పుడూ ఒంటరిగా అవ్వకండి.

30. "బాబా మరియు మీరు" – ఈ కంబైండ్ రూపాన్ని అనుభవము చేస్తూ, సదా శుభ భావన, శ్రేష్ఠ కామన, శ్రేష్ఠ వాణి, శ్రేష్ఠ దృష్టి, శ్రేష్ఠ కర్మల ద్వారా విశ్వ కళ్యాణకారీ స్వరూపాన్ని అనుభవము చేసినట్లయితే క్షణములో సర్వ సమస్యలను సమాధానపర్చగలరు. సదా ఒక స్లోగన్‌ను గుర్తుంచుకోండి – "సమస్యగానూ అవ్వము, అలాగే సమస్యను చూసి అలజడి చెందము, స్వయము కూడా సమాధాన స్వరూపులుగా ఉంటాము మరియు ఇతరులకు కూడా సమాధానాన్ని ఇస్తాము". ఈ స్మృతి సఫలతా స్వరూపులుగా చేస్తుంది.